# పశ్చిమ గోదావరి జిల్లా రాజ పత్రము

అధికారము వల్ల ప్రచురణ చేయబడినది

అసాధారణ ప్రకటన

No. 46/2021 తేది.03.08.2021

## నరసాపురం పురపాలక సంఘం

## ఫైనల్ నోటిఫికేషన్

[ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘం చట్టం 1965 లోని సెక్షన్ 83 ప్రకారం]

ఇందుమూలముగా యావన్మంది పురప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం గల ఆస్థి పన్ను విధింపు స్థానే ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 మరియు తేదీ.24.11.2020న జారీ చేసిన GO.MS.No.198 లోని "అస్థి పన్ను విదింపు నియమాలు -2020" లననుసరించి ఆస్తుల క్రయవిక్రయాలను రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల ' మూలధన విలువ ' ఆధారముగా ది.01-04-2021 నుండి ఆస్థి పన్ను విదించు టకు ప్రభుత్వం వారు ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు.

కావున ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం, 1965లోని సెక్షన్ 81,85 మరియు 87 ప్రకారం ఆస్తిపన్ను విదించుటకు గాను మరియు అట్టి ఆస్తిపన్ను రేటు నివాస భవనములు 'మూలధన విలువ' మొత్తం పై 0.15% మరియు నివాసేతర భవనముల 'మూలధన విలువ' మొత్తం పై 0.30% మరియు ఖాళీ స్థలములపై 'మూలధన విలువ'మొత్తం పై 0.20% విదించు లాగున కౌన్సిల్ వారు తమ తీర్మాణం నెం.84/225,తేదీ.30.12.2020 నందు ప్రతిపాదించి యున్నారు.వివరములు ఈ క్రింది షెడ్యూలు నందు చూపడమైనది.

## షెడ్యూలు

| | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలంపై పన్ను శాతం:0.20% (సంవత్సరమునకు) |
|---|---|---|---|
| | నివాస భవనములపై పన్ను శాతం: 0.15 | నివాసేతర భవనములపై పన్ను శాతం: 0.30 | |
| 1. సాధారణ పన్ను శాతం | 0.075 | 0.150 | 0.10 |
| 2. నీటి పన్ను శాతం | 0.020 | 0.040 | 0.027 |
| 3. డ్రైనేజ్ పన్ను శాతం | 0.011 | 0.022 | 0.014 |
| 4. లైటింగ్ పన్ను శాతం | 0.016 | 0.032 | 0.021 |
| 5. కన్జర్వెన్సి పన్ను శాతం | 0.028 | 0.056 | 0.038 |
| మొత్తం పన్ను శాతం | **0.15** | **0.30** | **0.20** |

అందుపై ,ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 నందలి సెక్షన్ 83 మేరకు సదరు ప్రతిపాదిత పన్ను శాతముల పై ప్రజలకు ఏవేని అభ్యంతరాలు /సూచనలు/సలహాలు ఉన్నయెడల 30 దినములలో అనగా తేది.05.07.2021 లోపు లిఖిత పూర్వకముగా పురపాలక సంఘ కార్యాలయములో దాఖలు పరచవలసినదిగా తెలియచేయుచూ డ్రాఫ్ట్(ముసాయిదా) నోటిఫికేషన్ ఆర్,ఓ.సి.నెం.516/2020/ఎ1,తేదీ.04.06.2021 వ తేదీన సాక్షి తెలుగు దినపత్రిక ద్వారా ప్రకటించటమైనది.అందుపై సదరు ప్రతిపాదిత పన్ను శాతములపై 5 అభ్యంతరములు (అర్జీలు) నిర్ణీత గడువు లోగా వచ్చియున్నవి.

అందుపై సదరు నూతన పన్ను విధానము అమలు జరుపు విషయమై అంతిమంగా కౌన్సిల్ వారి నిర్ణయమునకు సమర్పింపగా వారు ది.26.07.2021 తేదీగల కౌన్సిల్ తీర్మాణం నెం.49 నందు సదరు 5 అభ్యంతరముల నందు (అర్జీలు) సహేతుకమైన కారణములు ఏమియు లేనందున వాటిని తిరస్కరించుచూ ప్రభుత్వ ఉత్తర్వులు GO.MS.No.198,తేదీ.28.01.2021 నందలి ఉత్తర్వుల మేరకు నూతన విధానములో 'మూలధన విలువ ' ఆస్తిపన్ను విధింపు ది.01.04.2021 వ తేదీ నుండి ఆస్థి పన్ను రేటు నివాస భవనములు 'మూలధన విలువ' మొత్తం పై 0.15% మరియు నివాసేతర భవనముల 'మూలధన విలువ' మొత్తం పై 0.30% మరియు ఖాళీ స్థలములపై 'మూలధన విలువ' మొత్తం పై 0.20% అమలు జరుపుటకు ఆమోదించి యున్నారు. కావున సదరు 'మూలధన విలువ' ఆస్థి పన్ను విధానము ది.01.04.2021 నుండి నరసాపురం పురపాలక సంఘము నందు అమలులోనికి రాబడినదని తెలియజేయడమైనది.

కమీషనర్,
నరసాపురం మునిసిపాలిటి.

5/8/21